SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 22 | గురువారం, 11 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 22 | THURSDAY, JUNE 11, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## ఏడాదిలో 'మేడిగడ్డ' అందుబాటులోకి..

- 2027 జూన్/జూలై నాటికి పునరుద్ధరిస్తాం
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

2

# 8 ఏళ్లలో ఫ్యూచర్ సిటీ పూర్తి

"నాలాలు, కుంటలు, ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తే సహించేది లేదు. గతంలో దుర్మార్గులు చెరువులు, నాలాలు, పబ్లిక్ పార్కులను ఆక్రమించడం వల్లే ఇపుడు హైదరాబాద్‌లో వరద సమస్యలు వస్తున్నాయి. ఇప్పటికే నగరంలో పలు చెరువులు, కుంటల ఆక్రమణలు తొలగించి వాటిని పునరుద్ధిస్తున్నాం. బతుకమ్మ కుంట ఏమైనా ఎర్ల సుధాకర్ తాత ఆస్తా?. కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపుతాం.. తోకలు కత్తిరిస్తాం..

- సీఎం రేవంత్‌రెడ్డి

## న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌లతో పోటీ పడేలా నిర్మిస్తాం

- ఫ్యూచర్ సిటీకి అడ్డుపడితే అడ్డంగా తొక్కుతాం
- హైటెక్‌సిటీ, ఓఆర్ఆర్ నిర్మాణాలప్పుడూ కొందరు అడ్డుకున్నారు
- నాటి సీఎంలు ముందుకే వెళ్లారు.. నేడు వాటి ఫలాలు చూస్తున్నాం
- ఫ్యూచర్‌సిటీ రద్దు చేస్తామనేవాళ్లకు ప్రతిపక్ష హోదా కూడా రాదు
- డిసెంబరులో రాష్ట్రంలో మళ్లీ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం
- బంగారం కంటే విలువైనవి రంగారెడ్డి జిల్లా భూములు
- కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపుతాం: సీఎం రేవంత్‌రెడ్డి
- 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ' భవనం ప్రారంభం



రంగారెడ్డి, (వార్త వేదిక సూర్య)-జూన్ 10:

ప్రపంచానికి దిక్సూచిగా.. న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌లతో పోటీ పడేలా భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని ఎనిమిదేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. ఎవరు అడ్డుపడినా అడ్డంగా తొక్కుకుంటూ పోతామని హెచ్చరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మించిన 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ' (ఎఫ్‌సీడీఏ) భవనాన్ని రేవంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, రేపటి తరాల కోసం ఫ్యూచర్ సిటీకి శ్రీకారం చుట్టామన్నారు. ప్రపంచానికి దిక్సూచిగా నిలిచే విధంగా ఆధునిక మౌలిక సదుపాయాలు, పర్యావరణహిత ప్రణాళికలు, అత్యాధునిక సాంకేతికతతో తీర్చిదిద్దుతామన్నారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా మార్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో ఫ్యూచర్ సిటీ కీలక పాత్ర పోషిస్తుందని సీఎం పేర్కొన్నారు. ఫ్యూచర్‌సిటీలోకి గ్రీన్ ఫార్మా, గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు, ఐటీ కంపెనీలతో పాటు ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను ఆకర్షించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని.. అలాంటి వారిని ప్రజలు బండకేసి కొడతారని, వారికి రాజకీయంగా భవిష్యత్తు మిగతా 2లో..



# దివికేగిన దర్శక దిగ్గజం

## అనారోగ్యంతో భారతీరాజా కన్నుమూత

- గ్రామీణ జీవనాన్ని వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించిన డైరెక్టర్
- పదినారు వయదినిలే, ముదల్ మరియాదై వంటి ఎన్నో క్లాసిక్ చిత్రాలతో ప్రేక్షక హృదయాల్లో స్థానం
- సినీ, రాజకీయ ప్రముఖుల ఘన నివాళి
- తమిళ సర్కార్ లాంఛనాలతో ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు



చెన్నై, (వార్త వేదిక సూర్య)-జూన్ 10:

గ్రామీణ జీవనాన్ని సెల్యులాయిడ్‌పై అద్భుతంగా ఆవిష్కరించిన కోలీవుడ్ దిగ్గర్శకుడు.. పదినారు వయదినిలే, ముదల్ మరియాదై, వేదం పుదిదు వంటి ఆణిముత్యాల్లాంటి చిత్రాలతో ప్రేక్షకుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న లెజెండరీ డైరెక్టర్.. భారతీరాజా (84) ఇక లేరు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం కన్నుమూశారు. గత ఏడాది తన కుమారుడు, సినీ హీరో, దర్శకుడు మనోజ్ భారతీరాజా (48) గుండెపోటుతో మరణించినప్పటి నుంచి మిగతా 2లో..



## వేములవాడ అభివృద్ధికి రూ.86 కోట్లు

### నల్లగొండ తాగునీటికి రూ.83 కోట్లు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 10:

వేములవాడ అభివృద్ధి సంస్థ, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ప్రగతికి, మౌలిక సదుపాయాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఈమేరకు నిధులు సమకూరుస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 2026-27 బడ్జెట్ అంచనాల కింద.. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ ఆలయ ప్రాంత అభివృద్ధి సంస్థకు తొలి విడతగా రూ.35.25 కోట్లు విడుదల చేసింది. అనంతరం మరో ఉత్తర్వు ద్వారా అదే సంస్థకు రూ.51 కోట్ల అదనపు నిధులు సైతం మంజూరు చేసింది. దీంతో వీటీఏడీఏకు రూ.86.25 కోట్లు కేటాయించినట్లయింది. అలాగే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో తాగునీటి సరఫరా మెరుగు పరిచేందుకు సర్కారు సమాయత్తమైంది. దీని తొలి దశ పనుల కోసం.. రాష్ట్ర పట్టణ ఆర్థిక, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రూ.83 కోట్ల రుణం మంజూరు చేయడానికి అనుమతించింది. ఈమేరకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.



## రూ.కోటి పరిహారం ఇవ్వాలి

- లేనిపక్షంలో అధికారంలోకి రాగానే మేమిస్తాం
- వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డిమాండ్
- విశాఖలో స్టీల్‌ప్లాంటు ప్రమాద బాధితులకు పరామర్శ

విశాఖపట్నం, (వార్త వేదిక సూర్య)-జూన్ 10:

స్టీల్‌ప్లాంటు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.కోటి పరిహారం చెల్లించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడి విశాఖ సెవెన్‌హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం బయటకు వచ్చి చికిత్స పొందుతున్నవారి కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఆ తర్వాత స్టీల్‌ప్లాంటు కార్మిక సంఘాల నేతలతో ఆస్పత్రి లాబీలో 20 నిమిషాలపాటు చర్చించారు. మిగతా 2లో..

# సుస్థిరతకే పట్టం

- 12 ఏళ్ల పాలన ప్రజల పరిణతికి తార్కాణం
- కాంగ్రెస్ దుర్మార్గ ఉచ్చునుంచి దేశానికి రక్షణ
- ఎన్డీయే సాధించిన గొప్ప విజయం ఇదే
- నాడు దేశ ప్రజలకు కాంగ్రెస్ తీరని ద్రోహం
- పాలన, రాజకీయాల్లో అస్తవ్యస్త పరిస్థితులు
- 2014లో ఎన్డీయేనే చివరి ఆశాకిరణం
- ప్రతి ఎన్నికలోనూ మాపై సంపూర్ణ విశ్వాసం
- వికసిత్ భారత్.. ఇప్పుడు అందరి సంకల్పం
- కూటమి భేటీలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, జూన్ 10: దేశాభివృద్ధికి రాజకీయ సుస్థిరత, స్థిర ప్రభుత్వం ఉండటం అవసరమని ప్రజలు గుర్తించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్లుగా సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి...12 ఏళ్లు ప్రధానిగా కొనసాగిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పాలనారికార్డును బ్రేక్ చేసిన మోదీకి అభినందనగా ఢిల్లీలో ఎన్డీయే కూటమి నేతలు బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. ప్రధాని మోదీ మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యం ఒక పార్టీకి, ఒక ప్రభుత్వానికి సంబంధించింది ఎంతమాత్రం కాదని, అదిప్పుడు ప్రతి ఒక్కరి సంకల్పంగా మారిందని తెలిపారు. 'ప్రజలను దేవుని ప్రతిరూపాలుగా తలుస్తాను' అని ఆయన వ్యాఖ్యానించారు. తొలిసారి ప్రధాని బాధ్యతలు తీసుకున్న 2014కు ముందు పరిస్థితులను మోదీ గుర్తుచేసుకున్నారు. "2014కు ముందు కొన్ని దశాబ్దాలపాటు రాజకీయాల్లో, పాలనలో తీవ్రమైన సంక్షోభాలు, అస్థిరత రాజ్యమేలాయి. స్థిరమైన ప్రభుత్వం ఏం మిగతా 2లో..



2లో..

## అమరావతికి వరాలజల్లు!

- కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి పచ్చజెండా
- 2,534 కోట్లతో కార్యాలయాలు, గృహసముదాయ నిర్మాణం
- 5.53 ఎకరాల్లో రూ.1,299 కోట్లతో కార్యాలయ భవనం
- 17 ఎకరాల్లో కేంద్ర ఉద్యోగుల కోసం గృహ సముదాయం
- సీపీడబ్ల్యూడీ ప్రతిపాదనలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- పాత అంచనాలను పునఃసమీక్షించి కొత్త డీపీఆర్‌లు సిద్ధం
- అమరావతి అభివృద్ధిలో మరో కీలక ఘట్టం: సీఎం



## కాంగ్రెస్ పార్టీలో టీఎంసీ విలీనం!

- సోనియాగాంధీ ప్రతిపాదన.. సమయం కోరిన మమత..
- పార్టీలో కీలక పోస్టుల ఆఫర్

న్యూఢిల్లీ, జూన్ 10: పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రతిపాదించినట్లు తెలిసింది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్లు సమాచారం. మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం
11 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 22

Follow:



# రూ.కోటి పరిహారం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రి బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. స్టీల్‌ప్లాంటులో జరిగిన ప్రమాదం అత్యంత బాధాకరమని, నాసిరకం ముడిసరుకు వల్లే ఈ ఘటన జరిగిందన్నారు. మానవత్వం చూపాల్సిన చోట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందిస్తున్న తీరు అమానవీయంగా ఉందని పేర్కొన్నారు. ''స్టీల్‌ప్లాంటు ప్రమాదంలో మృతి చెందినవారికి రూ.1.72 కోట్లు పరిహారం అందుతుందని మంత్రి నారా లోకేశ్ ప్రకటించడం సరికాదు. కార్మికులకు ఇన్సూరెన్స్, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి వాటి ద్వారా సహజంగానే రూ.1.45 కోట్లు వస్తుంది. స్టీల్‌ప్లాంటు యాజమాన్యం రూ.25 లక్షలు, పీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి రూ.రెండు లక్షలు అందుతాయి. ఇంక ఇందులో మీరిచ్చేదేముంది...బోడి'' అని జగన్ వ్యాఖ్యానించారు. గతంలో ఎల్జీ పాలిమర్స్‌లో ప్రమాదం జరిగి 14 మంది మృతిచెందితే వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.కోటి చొప్పున అందజేశామన్నారు. ఉక్కు ప్రమాద మృతులకు కూడా అదే స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందజేయాలని జగన్ డిమాండ్ చేశారు. ఒకవేళ అలా ఇవ్వకపోతే తాము అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఇప్పుడు ప్రమాదంలో మరణించిన వారితోపాటు గతంలో మృతిచెందినవారి కుటుంబాలకు కూడా రూ.కోటి చొప్పున కుటుంబాలకు అందజేస్తామని వెల్లడించారు.

# ఏడాదిలో 'మేడిగడ్డ' అందుబాటులోకి..

నిజామాబాద్, (వార్త వేదిక సూర్య):

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను 2027 జూన్, జూలై కల్లా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. జూలై నాటికి పనులు పూర్తిచేసి నీటి విడుదలకు సిద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బుధవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద జరుగుతున్న పరీక్షలను కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ కల్నల్ పరిక్షిత్ మెహ్రా, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాకు వివరాలు వెల్లడించారు. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చడమే మొదటి తప్పిదమని గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కమీషన్ల కోసం తీసుకున్న తప్పుడు నిర్ణయంతో తెలంగాణకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. ప్రాజెక్టు డిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు కేంద్ర సంస్థల విచారణలో తేలిందని వెల్లడించారు. అయినా దీనిపై తమకు రాజకీయ దురుద్దేశం లేదని.. శాస్త్రీయ పద్ధతుల్లో బ్యారేజీల పునరుద్ధరణకు డిజైన్ కన్సల్టెంట్‌గా ముంబెకి చెందిన సంస్థను నియమించినట్లు తెలిపారు. సూచనల మేరకు జియోటెక్నికల్, హైడ్రాలిక్ పరీక్షలు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే నెల మొదటి వారంలోగా పరీక్షలు పూర్తి చేసి ఆగస్టు, సెప్టెంబరులో డిజైన్ రూపొందించి, సీడబ్ల్యూసీ, అనుమతులు తీసుకుంటామని తెలిపారు. నవంబరు, డిసెంబరు నుంచి పనులు ప్రారంభించి ఒక్క వర్కింగ్ సీజన్‌లోనే పూర్తి చేస్తామన్నారు. మూడు బ్యారేజీల్లో సుమారు 90 శాతం జీపీఆర్ స్టడీస్, 75-80 శాతం బోర్‌హోల్స్ డ్రిల్లింగ్ పూర్తయ్యాయని చెప్పారు. నాన్ డిస్ట్రక్టివ్ పరీక్షల్లో కాంక్రీట్ క్వాలిటీలో పెద్ద లోపాలు లేవని ప్రాథమికంగా తేలిందన్నారు. ఇతర పరీక్షల్లో లోపాలు ఉన్నాయని గుర్తించిన నేపథ్యంలో వాటిని సరిచేస్తూ కొత్త డిజైన్ రూపొందిస్తున్నామని తెలిపారు. మేడిగడ్డ బ్లాక్-7 పునరుద్ధరణకు ప్రత్యేక ప్లాన్ సిద్ధం చేశామని, 2027 నాటికి పునరుద్ధరణ పూర్తిచేసి, 50-70 ఏళ్ల పాటు బ్యారేజీలు పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఉత్తమ్ చెప్పారు. ఉత్తర తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జాకోరలో రూ.106 కోట్ల వ్యయంతో 7,975 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే జాకోర, చందూర్ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. అంతకుముందు ఆయన సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జాకోరలో బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి, పౌర సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల పూడికతీత చేపట్టి రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పెంచుతామన్నారు. సిద్దాపూర్ ప్రాజెక్టు పూర్తికి రూ.200 కోట్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# 8 ఏళ్లలో ఫ్యూచర్ సిటీ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)





ఉండదని హెచ్చరించారు. ఆనాడు రామాయణంలో రావణాసురుడు ఉన్నట్లుగా ఈనాడు శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉండి మారీచుడు, సుభాహులను రోడ్డు మీదకు వదిలాడని.. పెద్ద రాక్షసులు, పిల్ల రాక్షసులు కలిసి భారత్ ఫ్యూచర్ సిటీనీ అడ్డుకుంటాం... రద్దు చేస్తామంటున్నారని ఎద్దేవా చేశారు. 'మీరు రద్దయిన రూ.వెయ్యి నోటు లాంటివాళ్లు. మీకు భవిష్యత్తు లేదు. మిమ్మల్ని తెలంగాణ ప్రజలు తిరస్కరించారు. స్మశానానికి పంపారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు' అని పేర్కొన్నారు. హైటెక్ సిటీ, ఔటర్ రింగురోడ్డు, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఐటీ కంపెనీలు, ఫార్మాకంపెనీలు, జీనోమ్ వ్యాలీ వద్దని అడ్డుకున్న వాళ్లు ఆ రోజుల్లో కూడా ఉన్నారని.. ప్రజలు బాగుపడవద్దని కొందరు కుట్రలు, కుతంత్రాలు చేశారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆనాటి సీఎంలు వాటికి ఆగిపోయి ఆ ప్రాజెక్టులను ముందుకు తీసుకుపోకపోతే ఈనాడు ఐటీ రంగంలో 10 లక్షల మంది తెలంగాణ పిల్లలు రాణించేవారా? ఒక్కసారి ఆలోచించాలని ప్రజల్ని సీఎం కోరారు. ఏడ్చే వాళ్ల ముందు మనం జారిపడినట్లుగా కాకుండా మనం మరింత అభివృద్ధి సాధించాలన్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది డిసెంబరులో ఫ్యూచర్‌సిటీ పనులు ప్రారంభించి ఇప్పుడు కార్యాలయం ప్రారంభిస్తున్నామని, ఇది ప్రభుత్వ పనితనానికి, అధికారుల ప్రణాళికలకు నిదర్శమన్నారు.

## బంగారం కంటే విలువైనవి రంగారెడ్డి భూములు

కులీకుతుబ్‌షాలు, నిజాంలు హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి అద్భుతంగా విస్తరించడం వల్ల ప్రపంచ పటంలో నగరానికి గొప్ప గుర్తింపు వచ్చిందని సీఎం గుర్తు చేశారు. సైబరాబాద్.. రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చిందని, తెలంగాణకు వచ్చే ఆదాయంలో 60 శాతం ఇక్కడ నుంచే వస్తుందన్నారు. ఈనాడు సైబరాబాద్ ప్రాంతంలో ఎకరా రూ.200 కోట్లు పలుకుతోందని, బంగారం కంటే రంగారెడ్డి జిల్లా భూములే ఎక్కువ విలువ అని నిరూపించిన చరిత్ర సైబరాబాద్‌దే అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల సందర్భంగా ఎదురైన ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం చేస్తామన్నారు. డిసెంబరు నెలలో మళ్లీ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తామని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోని గ్రామాలను సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగం చేస్తున్నామని, ఈ ప్రాంతాలను అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

## కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపుతాం

నాలాలు, కుంటలు, ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తే సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. గతంలో దుర్మార్గులు చెరువులు, నాలాలు, పబ్లిక్ పార్కులను ఆక్రమించడం వల్లే ఇపుడు హైదరాబాద్‌లో వరద సమస్యలు వస్తున్నాయన్నారు. ఇప్పటికే నగరంలో పలు చెరువులు, కుంటల ఆక్రమణలు తొలగించి వాటిని పునరుద్ధిస్తున్నామన్నారు. బతుకమ్మ కుంట ఏమైనా ఎడ్ల సుధాకర్ తాత ఆస్తా? అని సీఎం ప్రశ్నించారు. కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపుతామని.. తోకలు కత్తిరిస్తామన్నారు. కాగా కందుకూరు, మహేశ్వరం మండలాల పరిధిలో మిగిలిన గ్రామాలన్నింటినీ ఫ్యూచర్‌సిటీ పరిధిలోకి తీసుకువచ్చేందుకు సీఎం అనుమతించారు. సంబంధిత ఫైలుపై సభా వేదికపైనే సంతకం చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన గదిలో పూజలు నిర్వహించారు.

## అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు: భట్టి

తెలంగాణ అభివృద్ధి కోసం తాము అహర్నిశలు కృషి చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు ఓటమితో ఎదురైన నిరాశ, నిస్పృహలతో విషం చిమ్ముతున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఎఫ్‌సీడీఏ, మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులపై కుట్రలు పన్ని అడ్డుకునే యత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలు చేయిచేయి కలిపి అభివృద్ధికి సహకరిస్తున్నారని, మరికొన్ని గ్రామాలను ఎఫ్‌సీడీఏ పరిధిలో విలీనం చేయాలని కోరుతున్నారని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించాలని కోరారు. ఫ్యూచర్ సిటీతో మరో కొత్త నగరాన్ని నిర్మించేందుకు అడుగులు పడ్డాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ ప్రాంతం ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా రూపుదిద్దుకుంటుందన్నారు. భూములు కోల్పోతోన్న రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్‌సరెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# అమరావతికి మరో వరం!

గుంటూరు/న్యూఢిల్లీ, <
(వార్త వేదిక సూర్య)-జూన్ 10:

రాజధాని అమరావతిలో మరో కీలక ప్రాజెక్టు ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. దేశ రాజధాని ఢిల్లీ తరహాలో ఇక్కడ కూడా కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి కేంద్రం ఆమోదముద్ర వేసింది. మొత్తం రూ.2,534 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ బృహత్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర పబ్లిక్ వర్క్స్ విభాగం (సీపీడబ్ల్యూడీ) ఇటీవల ప్రతిపాదనలు పంపగా ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదం తెలిపింది. ప్రపంచ స్థాయి నగరంగా రూపుదిద్దుకుంటున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ నగరంలో కేంద్రానికి సంబంధించిన అన్ని కార్యాలయాలను ఒకేచోటకు చేర్చేలా ఈ నిర్మాణం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. కేంద్ర కార్యాలయాల సముదాయం, గృహ నిర్మాణ సముదాయం రెండింటినీ కలిపి కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టుగా కేంద్రం నిర్మిస్తోంది. కేంద్ర ప్రభుత్వ జనరల్ పూల్ కార్యాలయా న్ని 5.53 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నా రు. ఈ కార్యాలయంలో 2 బ్లాక్‌లు ఉన్నాయి. మొదటిది ప్లాట్ సీ-9లో జీ+13 అంతస్తులతో (గ్రౌండ్ ఫ్లోర్ సేవల కోసం, 3 అంతస్తులు పోడియం పార్కింగ్, 10 అంతస్తులు కార్యాలయాల కోసం) కూడిన బ్లాక్ కాగా... మరొకటి ప్లాట్ సీ-8లో జీ+10 అంతస్తులతో(గ్రౌండ్ ఫ్లోర్ సేవల కోసం, 3అంతస్తులు పోడియం పార్కింగ్, 7 అంతస్తులు కార్యాలయాల కో సం) కూడిన బ్లాక్‌ను నిర్మిస్తారు. ఈ కార్యాలయాల్లో సుమారు 8 వేల మంది పనిచేసేందుకు వీలుంది. దాదాపు 1,800 ఈక్వివలెంట్ కార్ స్పేస్(ఈసీఎస్) సామర్థ్యంతో పార్కింగ్ సదుపాయం కల్పిస్తారు. మొత్తం 23,25,000 చదరపు అడుగుల బిల్ట్-అప్ ఏరియాతో నిర్మించే ఈ కార్యాలయం కోసం కేంద్రం రూ. 1,299.08 కోట్లు కేటాయించింది. అందులో ఉద్యోగులు, సందర్శకుల అవసరాలను తీర్చడానికి తగిన సౌకర్యాలు కల్పించనున్నారు. ఏటీఎంతో కూడిన బ్యాంకు, పోస్టాఫీస్, క్రెచ్, రిక్రియేషన్ రూమ్, మహిళలకు ప్రత్యేక గది, 100 మంది కూర్చునే సామర్థ్యంతో కాన్ఫరెన్స్ హాల్, 500 మంది కూర్చునే సామర్థ్యం గల మల్టీపర్పస్ హాల్, 4 క్యాంటీన్లు నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్(జీపీఆర్ఏ)ను 17 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న మొట్టమొదటి జీపీఆర్ఏ ప్రాజెక్ట్ ఇదే కావ డం విశేషం. ఇందులో టైప్-2 నుంచి టైప్-6 విభాగాల వరకు కలిపి మొత్తం 1,504 నివా స గృహాలతో కూడిన 11 రెసిడెన్షియల్ టవ ర్లు నిర్మిస్తారు. ఇందులో 1,972 ఈక్వివలెంట్ కార్ స్పేస్(ఈసీఎస్) సామర్థ్యంతో బేస్‌మెం ట్ పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం బిల్ట్-అప్ ఏరియా 31.30 లక్షల చదరపు అడుగులు ఉంటుంది. ఇందు లో 9.10 లక్షల చదరపు అడుగుల బేస్‌మెంట్ ఏరియా కూడా ఉంటుంది. నివాస సముదాయం నిర్మాణం కోసం రూ.1,234.91 కోట్లను కేంద్రం కేటాయించింది. కాగా, ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలో 7 లక్షల పనిదినా లు, తర్వాత నిర్వహణ దశలో 50 వేల పనిదినాలు కల్పించవచ్చని అంచనా. దివ్యాంగులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే లా 'బ్యారియర్-ఫ్రీ' క్యాంప్‌సలుగా తీర్చిదిద్దనున్నట్లు కేంద్రం వెల్లడించింది. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్, ఉద్యోగు ల నివాస సముదాయాల నిర్మాణానికి సం బంధించి 2018లోనే నాటి టీడీపీ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. 2019లో ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదనలు మూలనపడ్డాయి. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పాత అంచనాలను పునఃసమీక్షించి డీపీఆర్‌లు రూపొందించారు. అమరావతిలో రూ.2,534 కోట్ల వ్యయంతో 2 భారీ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపడం చారిత్రాత్మకమని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఏపీభవన్‌లో ఎంపీ సానా సతీశ్‌తో కలిసి మా ట్లాడారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చేసే దిశగా ఈ నిర్ణయం ఒక కీలక ఘట్టంగా మారబోతోందని తెలిపా రు. ఈ నిర్మాణాలను కేంద్ర ప్రజా నిర్మాణ శాఖ చేపట్టనుందని తెలిపారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌లో ఈ ప్రాజెక్టు భాగమని తెలిపారు. వీబీజీరాంజీ నిధుల్లో అత్యధిక భాగం ఏపీకి దక్కాయని పేర్కొన్నారు.

# సుస్థిరతకే పట్టం

(మొదటి పేజీ తరువాయి)

చేయగలుగుతుందనేది ఇన్నాళ్లకు ప్రజలు గ్రహించగలిగారు. వారి పరిణతికి నిదర్శనంగానే 12 ఏళ్లుగా పాలిస్తున్నాం. కాంగ్రెస్ దుర్మార్గపు ఉచ్చునుంచి దేశాన్ని రక్షించడం ఎన్డీయే కూటమి సాధించిన గొప్ప విజయం. మాకు ముందు పాలించిన కాంగ్రెస్ దేశ ప్రజలకు ద్రోహం చేసింది. 2014 నాటికి ప్రజలకు ఎన్డీయే ఆశాకిరణంగా కనిపించింది. కాంగ్రెస్‌ను ప్రతిసారీ తిరస్కరించడం ద్వారా మా ప్రభుత్వంపై వారు సంపూర్ణ విశ్వాసం ప్రకటించారు. ఈ విజయం ఎన్డీయే భాగస్వామ్య నేతలందరికీ చెందుతుంది'' అని మోదీ వ్యాఖ్యానించింది.

మోదీకి క్యాబినెట్, ఎన్డీయే నీరాజనాలు

భారత తొలి ప్రధాని నెహ్రూ పాలనా రికార్డును బద్దలుకొట్టి దేశంలో అత్యధిక కాలం ప్రధానమంత్రిగా కొనసాగిన ఘనత సాధించిన మోదీకి కేంద్ర క్యాబినెట్, ఎన్డీఏ కూటమి సభ్యులు నీరాజనాలు పట్టారు. ప్రధానమంత్రిగా మోదీ జరిపిన 12 ఏళ్ల యాత్ర భారత ప్రజాస్వామ్య చైతన్యానికి, ప్రజా విశ్వాసానికి, ప్రజల భాగస్వామ్యానికి సంకేతమంటూ...కేంద్ర క్యాబినెట్ తీర్మానించింది. బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశానికి మోదీ హాజరైనప్పుడు, మంత్రులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో అభినందించారు. ఒక ప్రభుత్వాధినేతగా మోదీ పాతికేళ్ల నిరంతర ప్రజాసేవ చేసిన నేతగా చరిత్ర సృష్టించారన్నారు. 2014లో తనను తాను ప్రధాన సేవకుడుగా అభివర్ణించుకున్న మోదీ సబ్ కీ సాథ్, సబ్ కీ విశ్వాస్ మంత్రానికి కట్టుబడి ఉన్నారని కొనియాడింది. ఆర్టికల్ 370 రద్దు, జీఎస్టీ, వన్ ర్యాంక్ వన్ పింఛను, సీఏఏ, భారత న్యాయసంహిత, లేబర్ కోడ్ ల సంఘటీకరణ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారని, నక్సలిజంతో పాటు ఉగ్రవాదాన్నీ దునుమాడి, ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా అమలు చేశారని క్యాబినెట్ ప్రశంసించింది. అంతర్జాతీయంగా భారత్ కు పేరు ప్రతిష్ఠలు సాధించారని, మేక్ ఇన్ ఇండియాను విజయవంతంగా అమలుచేశారని పేర్కొంది.

## 22 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంల హాజరు

క్యాబినెట్ సమావేశం అనంతరం భారత మండపంలో ఎన్డీఏ కూటమి నేతలను మోదీ కలుసుకున్నారు. మోదీ సాధించిన రికార్డును అభినందిస్తూ ఎన్డీఏలో కీలక భాగస్వామి, ఏపీ సీఎం చంద్రబాబు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అంతకుముందు ఎన్డీఏ సమావేశానికి వచ్చిన మోదీకి చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికి కండువా కప్పారు. ఆయనకు బాలాజీ విగ్రహాన్ని బహూకరించారు. ఆ తర్వాత జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల నేతలు ఒకరి తర్వాత మరొకరు మోదీని శాలువలు, పుష్పగుచ్ఛాలు, కండువాలతో సత్కరించారు. ఎన్డీఏ నేతలంతా ప్రధానితో గ్రూపు ఫొటో దిగారు. అనంతరం మోదీ అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. దేశంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల నిర్మాణం, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన తదితర అంశాలపై మోదీ సమీక్షను నిర్వహించారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాలకు చెందిన 22 మంది ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సమావేశానికి హాజరయ్యారు. స్వతంత్ర భారతావని రాజకీయ ప్రస్థానంలో ప్రధాని మోదీ పదవీకాలం ఒక అద్వితీయమైన గాథను ఆవిష్కరిస్తోందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. దేశానికి ప్రధాన మంత్రిగా అత్యధిక కాలం పదవిలో కొనసాగడం ద్వారా మోదీ రికార్డు సృష్టించడంపై ఆయన జాతీయ మీడియాకు రాసిన ప్రత్యేక వ్యాసంలో స్పందించారు. మోదీని భారత భవిష్యత్తు విధాతగా అభివర్ణించడానికి ఏమాత్రం సంకోచించబోనని అందులో స్పష్టం చేశారు. మరోవైపు, ప్రధాని మోదీ స్వయం ప్రకటిత మైలురాయిని దాటి ఉండొచ్చేమో గానీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి సారథ్యం వహిస్తూ దేశానికి ఒక గుదిబండలా మారారని కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది.

'ఝుల్ మురీ'ని పంచిన మోదీ

బెంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ దుకాణంలో ఝుల్‌మురీని ప్రధాని మోదీ కొనుగోలుచేసి తినడం అప్పట్లో ఆసక్తి కలిగించింది. ఆ ఎన్నికల్లో చర్చనీయాంశమైన ఈ చిరుతిండి, బుధవారం ఎన్డీయే కూటమి సమావేశంలోనూ ఆకర్షణగా నిలిచింది. సమావేశానికి హాజరైన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలకు ఝుల్‌మురీని పంచిపెట్టారు. బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి తొలుత ప్రధానికి ఝుల్‌మురీని అందించగా, ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సమావేశ మందిరంలోని అందరికీ పంపిణీ చేశారు.



# దివికేగిన దర్శక దిగ్గజం

(మొదటి పేజీ తరువాయి)

భారతీరాజా మానసికంగా కుంగిపోయారు. ఈ మధ్యకాలంలో పలుమార్లు ఆస్పత్రిపాలైన ఆయన.. గత కొన్ని రోజులుగా ఇంటిపట్టునే ఉండి వైద్యం చేయించుకుంటున్నారు. ఈ క్రమంలోనే బుధవారం వేకువజామున ఆయన తుదిశ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు వెల్లడించారు. 1941 జూలై 17న తమిళనాడులోని తేని జిల్లా అల్లినగరంలో జన్మించిన భారతీరాజా 1997లో పదినారు వయదినిలే చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు. సిగప్పు రోజాక్కళ్ (తెలుగులో ఎర్రగులాబీలు), అలైగల్ ఓవయదిల్లై (తెలుగులో సీతాకోకచిలుక), పుదియ వార్పుగళ్ (తెలుగులో కొత్తజీవితాలు).. ఇలా ఆయన దర్శకత్వంలో వచ్చిన మెజారిటీ చిత్రాలు క్లాసిక్స్‌గా నిలిచిపోయాయి. భారతీరాజా మృతిపట్ల తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, మాజీ ముఖ్యమంత్రులు ఎంకే స్టాలిన్, ఎడప్పాడి కె.పళనిస్వామి, సంగీత దర్శకుడు ఇళయరాజా, కోలీవుడ్ అగ్ర నటులు రజనీకాంత్, కమల్‌హాసన్ సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కాగా.. తమిళనాడు దిండుగల్ జిల్లా కొడైకెనాల్ సమీపాన వత్తలగుండు ఘాట్‌రోడ్డులోని ఆయన సొంత ఎస్టేట్‌లో భారతీ రాజా అంత్యక్రియలు గురువారం జరపనున్నట్టు ఆయన కుమార్తె జనని తెలిపారు. తండ్రి మరణవార్త తెలియగానే మలేసియా నుంచి చెన్నైకు చేరుకున్న ఆమె.. భారతీరాజా కోరిక మేరకే ఆయన అంత్యక్రియలను ఆయన స్వగ్రామంలో నిర్వహించనున్నట్టు తెలిపారు.

## తమిళ చిత్రపరిశ్రమపై తనదైన ముద్ర..

భారతీరాజా మరణం పట్ల సీఎం విజయ్ సంతాపం వ్యక్తం చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. 'దిగ్గజ దర్శకుడు భారతీరాజా భౌతికంగా ఇక లేరన్న వార్త తెలుసుకుని దుఃఖానికి లోనయ్యా. గ్రామీణ నేపథ్యంలో ఎన్నో చైతన్యవంతమైన చిత్రాలను రూపొందించిన ఆయన తమిళ చిత్రపరిశ్రమపై తనదైన ముద్ర వేశారు. 'పద్మశ్రీ' సహా పలు జాతీయ, రాష్ట్ర పురస్కారాలను అందుకున్నారు. భారతీరాజా మృతి తమిళ చిత్రపరిశ్రమకు పూడ్చలేని నష్టం'' అని అందులో ఆవేదన వెలిబుచ్చారు. చిత్రపరిశ్రమకు భారతీరాజా చేసిన సేవలకు గుర్తింపుగా.. ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో టీఎంసీ విలీనం!

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు. టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ మంగళవారం ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. తృణమూల్‌పై బీజేపీ ఒత్తిడి పెరుగుతుండడం పట్ల సోనియా ఆందోళన వ్యక్తం చేశారని, కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి. టీఎంసీని విలీనం చేయాలన్న సోనియా ప్రతిపాదనకు మమతా బెనర్జీ అంగీకరిస్తే.. దాదాపు 28 ఏళ్ల తర్వాత ఆమె తన సొంత గూటికి చేరినట్టు అవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగ్రెస్‌తో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వరుసగా మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు.

## విలీనం కుదరదు: రితబ్రత బెనర్జీ

టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం కుదరదని తిరుగుబాటు ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ వ్యాఖ్యానించారు. తనకు 64 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని తెలిపారు. పార్టీ అధిష్ఠానం తీరు నచ్చనివారే..తన వెంట వచ్చారని, ఇప్పుడు పార్టీతో కలిసి కాంగ్రెస్‌లో విలీనం అయ్యేందుకు వారెవరూ సిద్ధంగా లేరని అన్నారు. తమను లెజిస్లేటివ్ పార్టీగా గుర్తించాలని కోరుతూ అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ ఇవ్వనున్నట్టు చెప్పారు. టీఎంసీ ఎంపీలది కూడా ఇదే మాట అని ఆయన పేర్కొన్నారు.






## రోడ్డు భద్రత నేరాల నియంత్రణ పై అవగాహన

**గట్టుప్పల.జూన్.10.వార్త వేదిక సూర్య:**
గట్టుప్పల మండల కేంద్రం లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రైతు వేదికలో ఎస్ఐ సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ సంజీవ రెడ్డి మాట్లాడుతూ బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డు భద్రత నియమాలను పాటించాలని నేరాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ప్రజా భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామని జగన్నాథం పంకెర్ల ప్రభాకర్, మండల సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ భారత్ కుమార్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా ను అభివృద్ధి పరిచేందుకు కృషి : కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ టౌన్ జూన్ 10 వార్తా వేదిక సూర్య**



రాష్ట్ర రోడ్లు, భవనా లు, సినిమాటోగ్రఫీ శా ఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తె లిపారు. రైతు సంక్షే మం ప్రధాన ధ్యేయంగా తమ ప్రభుత్వం రైతుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. బుధ వారం ఆయన న ల్గొండ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాల యం ఇందిరా భవ న్ లో జిల్లా అధికారులతో సాగునీటి ప్రా జెక్టులు, రహ దారు లు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.
నల్గొండ జిల్లా అంతటికి సాగునీరు అందించి జిల్లాను సస్య శ్యామలం చేయడమే ధ్యేయమని, అందుకే ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్, బ్రాహ్మణ వెల్లెముల ,ఎస్ఎల్బీసీ సొరంగం వంటివి చేపట్టినట్లు తెలి పారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద పెండింగ్లో ఉన్న మైనర్లు, సబ్ మైనర్ల పై ఇరిగేషన్ అధి కారులతో సమీక్ష నిర్వహించారు. కాగా నార్కెట్ పల్లి మం డలం కొండపాకోని గూ డెంలో ఒక రైతుకు సంబంధించిన పొలంలో 40 మీటర్ల మేర కాలువ పనులు ఆగిపోయిన వి షయం అధికారులు మంత్రికి దిష్టికి తీసుకు రాగా , జిల్లా కలె క్టర్ నిదుల నుండి రైతుకు నష్టపరిహారం మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని మంత్రి అక్కడికక్కడే కలె క్టర్ ను ఆదేశించారు

## ముస్లిం మైనార్టీలకు నాణ్యమైన విద్యకు కృషి

**నల్గొండ టౌన్ జూన్ 10 వార్త వేదిక సూర్య**
ప్రజా ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ తో పాటు, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తు న్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మం త్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం అయన న ల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క లో 44 లక్షల రూపా యల వ్యయంతో నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.నూతనంగా నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాల నిర్మాణ ప నులు రేపటినుండి ప్రారంభమవుతాయని, అవసరమైతే కో టి రూపాయల వరకు ఖర్చు చేసి మంచి భవనాన్ని నిర్మిస్తా మని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు.
గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉర్దూను రెండవ భాషగా చే యడం జరిగిందని, సచార్ కమిటీ సిఫారసుల మేరకు ము స్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. విద్య, ఉ ద్యోగాలలో ముస్లింలకు రిజర్వే షన్లు కల్పిస్తున్నామని, రిజర్వేషన్ తో పాటు, నాణ్యమైన విద్యను అందించేందుకు తాను కృషి చేస్తున్నట్టు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ విద్యతో పాటు, ఏఐ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతున్నదని, ఈ అవకాశాన్ని ముస్లిం మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు : ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జూన్ 10 ( వార్త వేదిక సూర్య ):-**
దేవరకొండ నియోజకవర్గంలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై ఎంపీడీవోలు మరియు హౌసింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన పేద కుటుంబాలు ఏ కారణం చేతనైనా ఎా3 జాబితాలో ఉన్నట్లయితే, వారి అర్హతలను పరిశీలించి ఎా1 జాబితాలోకి మార్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ముఖ్యంగా గుడిసెలు, మిద్దెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి వారికి శాశ్వత గృహాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# నగరాభివృద్ధికి ప్రజల సూచనలే మార్గదర్శకం

### మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర
### ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" వార్డు సభలు

**నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" ప్రత్యేక వార్డు సభల కార్యక్రమం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం నాల్గవ, చివరి విడత వార్డు సభల తో విజయవంతంగా ముగిసింది. చివరి విడతలో భాగంగా డివిజన్ నెంబర్లు 11, 31, 32, 33, 34, 35, 36, 37, 41, 43, 47, 48 లలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించగా, ప్రజలు, కార్పొరేటర్లు, వార్డు అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా నగర ప్రజల అభిప్రాయాలు, అవసరాలు, సమస్యలు, అభివృద్ధి సూచనలను నేరుగా తెలుసుకునే అవకాశం లభించిందన్నారు. ప్రజల సహకారం,



భాగస్వామ్యంతో నిర్వహించిన వార్డు సభలు నగరాభివృద్ధి ప్రణాళికలకు బలమైన పునాది వేశాయని పేర్కొన్నారు. వార్డు సభలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్--2026, ఫోర్ వే వేస్ట్ సెగ్రిగేషన్, "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కింద వర్షపు నీటి సంరక్షణ, వర్షాకాల సన్నద్ధత చర్యలు, డ్రైనేజీల నిర్వహణ, నిరంతర తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నివారణ, రహదారులు, వీధి దీపాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, హరితహారం మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతి వార్డులో స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజా సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు మరియు సూచనలు స్వీకరించారు. అందిన ప్రతిపాదనలను నమోదు చేసి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో నాలుగు విడతలుగా నిర్వహించిన వార్డు సభలు విజయవంతంగా పూర్తికావడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన గౌరవ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు మరియు నగర ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలు మరియు అవసరాలను సమగ్రంగా పరిశీలించి భవిష్యత్ నగరాభివృద్ధి ప్రణాళికల్లో పొందుపరుస్తామని, ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందించేందుకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని కమిషనర్ స్పష్టం చేశారు. "ప్రజలతో కలిసి -- ప్రజల కోసం -- ప్రజల అభివృద్ధే మా లక్ష్యం" అనే భావనతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు.

# జూన్ 12న జరుగు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### కత్తుల లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

**చిట్యాల వార్త వేదిక సూర్య**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 20వ మహాసభలు జూన్ 12న తిప్పర్తి మండలంలోని దుప్పలపల్లి కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటలకు జరుగు మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం నాడు చిట్యాల మండలం నేరడ గ్రామంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల, ఉపాధి హామీ కూలీల హక్కుల రక్షణకై పోరాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 20వ మహాసభలు జయప్రదం



చేయాలని అన్నారు . ఈ మహాసభలలో వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పడిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని పాత చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని కోరుతూ పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు.
సంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగిన ఆందోళనలు సమీక్షించి భవిష్యత్ మూడు సంవత్సరాల పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ, కార్మిక వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై రైతులు వ్యవసాయ కార్మికులు కలిసి ఐక్య ఉ ద్యమాలకు సిద్ధం కావలసిన ఆవశ్యకత మహాసభలో చర్చించడం జరుగుతుందని అన్నారు.
ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు పని ప్రదేశాలలో ప్రమాదాలు పనిముట్లు పంపిణీ కోసం పట్టణ ప్రాంతాలలో ఉపాధి వర్తింప చేయడం కోసం తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇస్తామని ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 12,000 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, సంఘశీ మండల అధ్యక్షులు కోనేటి రాములు, మండలకార్యదర్శి కల్లూరి కుమారస్వామి,నాయకులు కందగట్ల గణేష్, వడ్డేపల్లి ఎల్లయ్య, సంకోజు నర్సింహాచారి, ఐతరాజు అంజయ్య, పోలోజు ఈశ్వారాచారి, కల్లూరి శత్రాగ్ నుకుమార్, చిరాభోయినా వెంకన్న, సిలివేరు బిక్షం, చిర్రభోయినా విజయ్, వరికిప్పల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**దేవరకొండ జూన్ 10(వార్త వేదిక సూర్య ):-**
దేవరకొండ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కలిపి మొత్తం 246 మంది లబ్ధిదారులకు రూ. 2,46,28,536 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచే గొప్ప సంక్షేమ పథకాలే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలన్నారు. వివాహ ఖర్చుల భారం కారణంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉ పయోగపడుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో



పనిచేయాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్నాయని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకొని, అర్హులైన వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని ప్రయోజనం పొందాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నిరంజన్ మృతి బాధాకరం

### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ జూన్ 10( వార్త వేదిక సూర్య ):-**
చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాగని నిరంజన్ మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నా రు. బుధవారం చిత్రియాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నిరంజన్ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరంజన్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, కేతావత్ శంకర్ నాయక్, వంగూరి పాపయ్య గౌడ్ పాల్గొన్నారు

# ఆంజనేయులు కుటుంబానికి న్యాయం చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు బీఎస్పీ పార్టీ పార్లమెంట్ సభ్యుడు పృథ్వీరాజ్

**ఉర్కొండ, జూన్ 10(వార్తా వేదిక సూర్య)**
నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలోని మాదారం గ్రామానికి చెందిన పిన్నంశెట్టి ఆంజనేయులు కుటుంబంపై వారి బంధువులు దాడి చేయడంతో పాటు, సంబంధిత భూమి హద్దులను తమ పేరుతో స్లాట్ బుక్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడం తీవ్ర అన్యాయమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు ఆరోపించారు. ఈ వ్యవహారంలో బాధిత కుటుంబానికి న్యాయం జరగకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.
ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ పార్లమెంట్ సభ్యుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. ఈ విషయమై తహసీల్దార్‌ను ప్రశ్నించగా, తమకు కూడా సమాచారం అందిందని చెప్పారని తెలిపారు. అయితే, బాధిత కుటుంబ సభ్యులు మూడు రోజుల ముందే తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, తాము ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఆంజనేయులు కుటుంబ సభ్యులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, దీనిపై కలెక్టర్ ఇరు వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఒక వర్గానికే అనుకూలంగా వ్యవహరించి మరో



వర్గానికి అన్యాయం చేస్తారని ఆయన ఆరోపించారు.
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి విధానంలో ఎదురైన సమస్యల మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి వ్యవస్థ కూడా పేద రైతులకు ఇబ్బందులు కలిగించేలా మారుతోందని విమర్శించారు. భూముల విషయంలో పేద రైతులకు పూర్తి రక్షణ కల్పించేలా చట్టాలను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశంపై త్వరలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత ఉ న్నతాధికారులను కలిసి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా, వాస్తవాలను పరిశీలించి న్యాయం ఉన్నవారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ గూటం విజయ్,ఎఎజూ గడ్డం విజయ్, జంగయ్య నాగర్ కర్నూల్ ఇంచార్జ్ మద్దిలేటి ఎంజూ,తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధనగర్ డివిజన్లో ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టిన మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, జూన్ 10(వార్త వేదిక సూర్య)**
మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ లోని ఎస్ఐఆర్ ఓట్ల కార్యక్రమంలో భాగంగా బుధవారం మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఇంటింటికి తిరుగుతూ ఓట్లు తొలగకుండా నూతన ఓట్లకు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటు హక్కును వినియోగించుకుంటే ప్రజాస్వామ్యాన్ని పరీక్షించుకున్నట్లే రండి రారండి కోటర్గా నమోదు చేసుకుందాం ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థను తీర్చిదిద్దుకుందామని అదేవిధంగా మీరు వేసే ప్రతి ఓటు దేశ ప్రగతికి ప్రజల భవిష్యత్తుకు చోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త రాజ్ సుందర్, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బ్రహ్మచారి, మల్లేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# నర్కుడలో గ్రామ సభ

### - గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం: సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్

**రాజేంద్రనగర్, జూన్ 10 ( వార్త వేదిక సూర్య ) :**
నర్కుడ గ్రామ పంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం ప్రత్యేక గ్రామ సభ ఘనంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వర్షాకాల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో పరిశు భ్రత, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, హానికర చెత్తను వేర్వేరుగా సేకరించడం, వాటి నిర్వహణలో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై వివరంగా తెలియజేశారు. సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. 99 రోజుల ప్రణాళికను విజయవంతంగా అమలు చేసి నర్కుడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అలాగే మహిళా సంఘాల నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ నాయకులు, యువకులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మున్నీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య , పలు శాఖల అధికారులు , ఉప సర్పంచ్ నీరటి మహేష్, వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య, చౌట రాజు, తొంట జంగమ్మ, కనకమామిడి విష్ణు, కుంచ లత--కుమార్ గౌడ్, బుర్కుంట నాగరాజు, పులిమామిడి శాలిని--శ్రీకాంత్ గౌడ్, పర్వతం వినోద్, లింగం సంధ్య--నవీన్, గూడెపు నీరజ--లక్ష్మణ్, కర్రె అఖిల--గణేష్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం
జూన్ 11, 2026
సంపుటి : 2 సంచిక : 22
Follow:

# మోదీ 12 ఏళ్ల నాయకత్వానికి కృతజ్ఞతగా ప్రత్యేక పూజలు

**రాజేంద్రనగర్ జూన్ 10 ( వార్త వేదిక సూర్య ) :**
భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దేశ ప్రజల విశ్వాసంతో వరుసగా 12 సంవత్సరాలుగా భారత ప్రధానమంత్రిగా సేవలందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి కృతజ్ఞతగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రేమవతిపేట గ్రామంలోని శ్రీ శ్రీ పాండురంగ శివ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు సుస్థిర పాలన కొనసాగాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అంతర్జాతీయ స్థాయిలో విశేష గుర్తింపు పొందిందని, పలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని పేర్కొన్నారు. దేశాభివృద్ధి కోసం ఆయన మరింత కాలం సేవలందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వైస్ శ్రీధర్, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, మైలార్ దేవ్ పల్లి అధ్యక్షుడు



వినయ్ రెడ్డి, సోల్కర్ రెడ్డి, కోరిని సదానంద్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సరిత రెడ్డి, వేణుగోపాల్, భవానీ దాస్, ఈశ్వర్, మురళీమోహన్, నారతం రెడ్డి, ఆగపల్లి నరసింహ, యాదగిరి యాదవ్, రఘు ముదిరాజ్, శశికాంత్, రూపేష్ శుక్ల, యాదయ్య, మధుసూదన్ రెడ్డి, నరసింహ, రాజిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.






## కాటేదాన్‌లో మోదీ 12 ఏళ్ల పాలన విజయోత్సవం

**- శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**- "వికసిత భారత్" లక్ష్యానికి మోదీ నాయకత్వం స్ఫూర్తి - నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్, జూన్ 10 ( వార్త వేదిక సూర్య ) :**
కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో ప్రగతి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 12 సంవత్సరాల మోదీ ప్రభుత్వ విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో దేశ సేవలో మరింత కాలం కొనసాగాలని ఆలయంలో ప్రార్థనలు నిర్వహించారు. మోదీ 12 ఏళ్ల పాలన భారతదేశ అభివృద్ధికి, 140 కోట్ల ప్రజల ఆకాంక్షలకు బలమైన పునాది వేసిందని నాయకులు పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్టను మరింత పెంచిన ఈ పాలన, "వికసిత భారత్" లక్ష్య సాధనకు మార్గద ర్శకంగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకం నిర్వహించి, మోదీ నాయ కత్వంలో దేశం మరింత బలంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్, సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి, రావుల భాస్కర్, సంతు గౌడ్, నవారు మురళీధర్ రెడ్డి, బబ్లూ, సి హెచ్. వెంకట రమణ, కొవ్వకుల బాబు, పృధ్వీ రాజ్, ఎన్ను శంకర్ రెడ్డి, ఎ . శివ, గోపాల్ నాయక్, కుర్మయ్య, రాజు స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరినగర్ లో అస్తవ్యస్తంగా మారిన భూగర్భ డ్రైనేజీ

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, నిరసన తెలిపిన ఫలితం శూన్యం**

**బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్**

**కుత్బుల్లాపూర్, జూన్ 10 (వార్త వేదిక సూర్య ) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరినగర్ లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. కార్పొరేషన్ రద్దు అయిన నాటినుండి అధికారులు పూర్తిగా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ అధికారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు బుధవారం జగద్గిరి నగర్ లో ఆయన పర్యటించి సమస్యను పర్యవేక్షించారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మున్సిపల్ అధికారులు సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. జగద్గిరి నగర్ లో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని పలు దఫాలుగా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ సమస్య పరిష్కారం మంచినీటితో మురుగునీరు కలిసి ప్రవహిస్తున్న వలన ప్రజల కుళాయిలలో మురుగునీరు రావడం ఇక్కడ గత కొన్ని రోజులుగా పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలోనే సమస్య ఇంత జటిలంగా ఉంటే రానున్న వర్షాకాలంలో ఎలా ఉంటుందని ప్రశ్నించారు. వెంటనే మునిసిపల్ అధికారులు, జలమండలి అధికారులు స్పందించి సమస్య పరిష్కరించకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు, జలమండలి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, విజయ్, శ్రీనివాస్ రాకేష్, లత, పద్మ, ఉమా, లావణ్య, కనకమ్మ, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాకాన్స్ కిడ్స్ అన్‌ప్లగ్డ్ ప్రీ-స్కూల్ ప్రారంభం

**రాజేంద్రనగర్, జూన్ 10 ( వార్త వేదిక సూర్య ) :**
అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్‌గూడలో నూతనంగా ఏర్పాటు చేసిన మాకాన్స్ కిడ్స్ అన్‌ప్లగ్డ్ ప్రీ-స్కూల్, డే కేర్ మరియు యాక్టివిటీ సెంటర్ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ . ప్రకాష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు అందుబాటులోకి రావడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రీ-స్కూల్‌లు, డే కేర్ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని, తల్లిదండ్రులకు నమ్మకమైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త విద్యా కేంద్రం ప్రారంభంతో హైదర్‌గూడ ప్రాంతంలోని చిన్నారులకు మెరుగైన విద్యా, వినోద, అభివృద్ధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి



అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ తొలకంటి ప్రేమ్ దాస్ గౌడ్ స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## ఎడిఫై కిడ్స్ ప్రీ-ప్రైమరీ స్కూల్ ప్రారంభం

**రాజేంద్రనగర్, జూన్ 10 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ టీఎన్‌జీఓ కాలనీ, గణేష్‌నగర్ కట్టెడాన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎడిఫై కిడ్స్ ప్రీ-ప్రైమరీ స్కూల్ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించిన ఎమ్మెల్యే, చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు విలువల ఆధారిత బోధన అందించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక విద్యేనని పేర్కొన్న ఆయన, ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్యాసంస్థలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, కాలనీ వాసులు పాల్గొని పాఠశాల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ తొలకంటి ప్రేమ్ దాస్ గౌడ్, స్కూల్



యాజమాన్యం పాల్గొన్నారు.

## శిల్పా ఎవెన్యూ పార్కు స్థలాన్ని కబ్జా...

**ప్రహరి గోడను కూల్చివేసిన కబ్జా రాయుళ్లు**

**కంటెయినర్ వేసి దర్జాగా కబ్జాకు పాల్పడినా**

**పట్టించుకోని అధికారులు**

**కబ్జా రాయుళ్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన**

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి, జూన్ 10 (వార్త వేదిక సూర్య) :
కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని శిల్ప ఎవెన్యూ పార్క్ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేస్తున్న విషయం స్థానిక కాలనీ వాసుల ద్వారా తెలుసుకున్న కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం పరిశీలించారు. స్థానికులతో కలిసి పార్క్ స్థలాన్ని పరిశీలిస్తున్న క్రమంలో అక్కడ ఉన్న కొందరు కబ్జా దారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో పార్క్ చుట్టూ గతంలోనే నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేసి ఏకంగా కంటెయినర్ వేసి దర్జాగా కబ్జాకు పాల్పడినా అధికారులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపల్ పార్కులను కూడా కబ్జా చేస్తున్న అధికారులు కళ్ళు



మూసుకోవడం దారుణమని మండిపడ్డారు. కోట్లాది రూపాయల విలువైన భూములను పట్టపగలు కబ్జా చేస్తున్న అధికారులకు చీమ కుట్టినట్లుగా కూడా లేదని, శిల్ప లే అవుట్ లోని పార్కు స్థలాన్ని పరిరక్షించేందుకు చాలా కాలం కిందటనే జిహెచ్ఎంసి అధ్వర్యంలో ప్రహరీ గోడలను నిర్మించారని తెలిపారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు, పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా కబ్జా దారుల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. సి యం సి కమిషనర్ జి సృజన కలసి పార్క్ కబ్జా విషయము పై పిర్యాదు చేసారు. కబ్జా దారుల నుండి పార్కును రక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, కృష్ణా రెడ్డి, రాజేష్, సాయి శ్రీనివాస్, భారతి, కన్నలతా, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్‌ఓల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

**- అర్హులైన వారిని తక్షణమే నియమించాలి:**

**ఆర్డీవో శ్రీధర్ కు వినతిపత్రం**

**రాజేంద్రనగర్, జూన్ 10 ( వార్త వేదిక సూర్య ) :**
ఎస్ఐఆర్ కార్యక్రమం కోసం కేటాయించిన బూతుల్లో కొంతమంది బీఎల్‌ఓలు విధులను సరిగా నిర్వహిం చడం లేదని బీఎల్‌ఏ-2 ప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మ్యాపింగ్ ప్రక్రియపై సరైన అవగాహన లేకపోవడం, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా కార్యక్రమం సమర్థవంతంగా ముందుకు సాగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో అర్హత లేని బీఎల్‌ఓలను తక్షణమే విధుల నుంచి తొలగించి, పూర్తిస్థాయి అవగాహన కలిగిన, చదువుకున్న మరియు శిక్షణ పొందిన కొత్త బీఎల్‌ఓలను నియమించాలని కోరుతూ ఆర్డీవో శ్రీధర్ కి వినతిపత్రం



సమర్పించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ఒక పెద్ద బాధ్యతతో కూడిన మహాయజ్ఞంలా ఉండగా, ఇందులో బీఎల్‌ఓల పాత్ర అత్యంత కీలకమని నాయకులు పేర్కొన్నారు. కావున బాధ్యతగా పనిచేసే వారినే ఎంపిక చేయాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్ఐఆర్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ ఎస్ఐఆర్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బీజేపీ ఆఫీస్ సెక్రటరీ విజయ్ కుమార్, హరి కిషన్ జీ, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్, మల్లేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్‌లో విషాదం

**ఆర్టీసీ బస్సులోంచి కిందపడి జీఎంఆర్ ఉద్యోగి మృతి**

**రాజేంద్రనగర్, జూన్ 10 ( వార్త వేదిక సూర్య ) :**




శంషాబాద్ మండల పరిధిలోని శాంతంరాయి (శాతం రాయి) సమీపంలో బుధవారం ఉదయం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నడుస్తున్న ఆర్టీసీ బస్సులోంచి ప్రమాదవశాత్తు కిందపడి ఓ ప్రయాణికుడు సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. కాకునూరు నుండి అఫ్జల్‌గంజ్ వైపు వెళ్తున్న రూట్ నంబర్ 532 ఆర్టీసీ బస్సు శంషాబాద్ మీదుగా హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మైపాల్––జీఎంఆర్ సంస్థలో ఉద్యోగిగా పనిచేస్తున్న ఓ వ్యక్తి సదరు బస్సులో ప్రయా ణిస్తున్నాడు. బస్సు శాంతంరాయి సమీపంలోకి రాగానే, నడుస్తున్న వాహనం వెనుక వైపు డోర్ నుండి అతడు అకస్మాత్తుగా కిందపడిపోయాడు. వేగంగా రోడ్డుపై పడటంతో అతడి తలకు తీవ్రమైన గాయాలై, భారీగా రక్తస్రావం జరిగింది. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే సదరు ఉద్యోగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న వెంటనే శంషాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం కారణంగా రహదారిపై నిలిచిపోయిన ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధీకరించి, వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

## ప్రజా సమస్యలతో అత్తాపూర్ సర్కిల్ డీసీని ఆశ్రయించిన టీడీపీ నాయకుడు ఉస్మామూరి విజయ్ కుమార్

**రాజేంద్రనగర్, జూన్ 10 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం టీడీపీ నాయకుడు ఉస్మామూరి విజయ్ కుమార్ అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని మురుగునీరు రోడ్లపై నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆయన తెలిపారు.



దీనివల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. అనేక రోడ్లు గుంతలమయంగా మారి వాహనదారులు, విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయని, శ్మశానవాటికల్లో కనీస సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. అలాగే వీధి కుక్కల బెడద పెరిగిపోవడంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు భయాందోళనలకు గురవుతున్నారని, పలు ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయక రాత్రివేళల్లో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.

ప్రజల నుంచి పన్నులు, వివిధ రకాల ఛార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం కనిపించడం బాధాకరమని విమర్శించిన ఉస్మామూరి విజయ్ కుమార్, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమస్యలను పరిశీలించి, డ్రైనేజీ మరమ్మతులు, రోడ్ల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, శ్మశానవాటికల అభివృద్ధి, వీధి కుక్కల నియంత్రణ, వీధి దీపాల ఏర్పాటు తదితర అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.






# కస్తూరి వెలుగులో... దామెర భీమనపల్లి సర్కారు బడి సరికొత్త రూపు

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )





మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఇప్పుడు సరికొత్త రూపుతో అందరినీ ఆకట్టుకుంటోందని, కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యం లో సుమారు రూ. 4.5 లక్షల వ్యయంతో పాఠశాలను అభివృద్ధి చేసి విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాల స్థాయి వాతావరణాన్ని కల్పించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం తెలిపారు.

పాఠశాల తరగతి గదుల గోడలపై విద్యాపరమైన ఆకర్షణీయ చిత్రాలు వేయించడంతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతోందని, అలాగే విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చొనేలా నూతన ఐరన్ డెస్క్ బెంచీలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. విద్యార్థులకు టై, బెల్ట్, షూస్, సాక్సులతో పాటు క్రీడా సామగ్రిని కూడా ప్రతి సంవత్సరం కస్తూరి ఫౌండేషన్ అందజేయడంతో చిన్నారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పాఠశాల గతం లో కంటే ఇప్పుడు ఎంతో మారిపోయిందని, గోడలపై ఉన్న బొమ్మలు, కొత్త డెస్కులు విద్యార్థులను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, పాఠశాల అభివృద్ధికి సహకారం అందించిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ కస్తూరి కి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాలడుగు చంద్రయ్యకు నివాళి

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )



దుప్పలపల్లి గ్రామపంచాయతీ కార్మికుడు, కళాకారుడు పాలడుగు చంద్రయ్య మరణం ఆ గ్రామ ప్రజలకు తీరని లోటు అని తిప్పర్తి మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి యం. డి సలీమ్ అన్నారు. బుధవారం నల్గొండ పట్టణంలోని ఏ ఆర్ నగర్ లో తన నివాసంలో అనారోగ్యంతో మరణించిన పాలడుగు చంద్రయ్య పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారుడిగా దోపిడీ జరుగుతున్న తీరును నాటకాల ద్వారా చైతన్య పరిచే వారిని గ్రామపంచాయతీ కార్మికుడిగా దుప్పలపల్లిలో నిరంతరం యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనేవారిని అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం, సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ తదితరులు నివాళులర్పించారు.

# “వేగం కాదు... ప్రాణాలతో గమ్యానికి చేరుకోవడమే ముఖ్యం”



డిజిపి వి.వి. శ్రీనివాస్ రావు

ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నేర్చుకోవాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



## వెలిమినేడు గ్రామ సభలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన డిజిపి వి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )

ప్రజా పాలనా -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో గ్రామ సభ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో “అరైవ్ అలైవ్” రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిజిపి టెక్నికల్ సర్వీసెస్ వి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి వి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు ప్రతి కుటుంబాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ఒక కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి, పిల్లల భవిష్యత్తు, కుటుంబ సభ్యుల జీవన విధానం పూర్తిగా దెబ్బతింటుందని అన్నారు. సమయం లేదనే తొందర, నిర్లక్ష్యపు డ్రైవింగ్, అధిక వేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.

ప్రత్యేకంగా యువత లో ఓవర్ కాన్ఫిడెన్స్ డ్రైవింగ్ పెరుగుతోందని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల మరణాల శాతం అధికంగా ఉంటోందని తెలిపారు. అధిక వేగం, తప్పు దారిలో వాహనాలు నడపడం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా 90 శాతం ప్రమాదాల్లో తీవ్ర గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు.వి “వేగంగా వెళ్లడం ముఖ్యంకాదు -- ప్రాణాలతో గమ్యస్థానానికి చేరుకోవడమే ముఖ్యము” అని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన మొదటి గంటను “గోల్డెన్ అవర్”గా పేర్కొంటూ, ఆ సమయంలో బాధితుడిని ఆసుపత్రికి తరలిస్తే



ప్రాణాలు కాపాడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు చికిత్స నిమిత్తం రూ. 1,50,000 వరకు క్యాష్‌లెస్ చికిత్స అందించే విధానంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. రాష్ట్ర డిజిపి ఆధ్వర్యంలో ట్రాఫిక్ మేనేజ్మెంట్ అండ్ రోడ్డు సేఫ్టీ ద్వారా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం పోలీస్ శాఖ పలు చర్యలు చేపట్టిందన్నారు. వెలిమినేడు గ్రామ పరిధిలో 2023 సంవత్సరంలో ప్రమాదాల ద్వారా 16 మంది మరణించగా, 2024 లో 13 మంది, 2025 లో 9 మంది, ఈ సంవత్సరం ఇప్పటివరకు కేవలం ఇద్దరు మాత్రమే మరణించారని తెలిపారు. రోడ్లలోని లోపాలను గుర్తించి సరిచేయడం, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఇంజనీరింగ్ మార్పులు, రోడ్డు మరమ్మత్తులు, హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు, లైటింగ్ వంటి చర్యలు చేపట్టడం వల్ల ప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు.

“ప్రమాదం ఎప్పుడు, ఎలా జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. మనం జాగ్రత్తగా ఉన్నా ఎదుటివారి నిర్లక్ష్యం ప్రమాదానికి కారణమవుతుంది. అందుకే ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నేర్చుకోవాలి” అని ఎస్పీ సూచించారు. మన తప్పు వల్ల ఇతరులు ఇబ్బంది పడకూడదనే సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం వెలిమినేడు గ్రామ సర్పంచ్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలంతా రోడ్డు ప్రమాదాల నివారణకు సామాజిక బాధ్యతగా కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఇకపై గ్రామంలో హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని గ్రామస్థులతో కలిసి తీర్మానం చేశారు. కార్యక్రమం అనంతరం డ్రైవర్ల, గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని డిజిపి, ఎస్పీ సందర్శించి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరుణ్ రెడ్డి, ఎస్బి సీఐ ఆది రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ లు రవి కుమార్, విష్ణు, డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య, ఇతర పోలీస్ అధికారులు, గ్రామ ప్రజలు, యువత, డ్రైవర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 11 వ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి




## సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )

11 వ డివిజన్ లో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో సీపీఎం పట్టణ కార్యదర్శి కామ్రేడ్ దండెంపల్లి సత్తయ్య పాల్గొని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం 11వ డివిజన్ అర్బన్ కాలని లో వార్డు సభ జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. డివిజన్‌లో నెలకొన్న తాగునీటి కొరత, పారిశుధ్య సమస్యలు, దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, వీధి దీపాల సమస్యలు తదితర ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కతాలగూడ, మామిల్లగూడెం లో ఉన్న స్మశాన వాటికలు ఆక్రమణకు గురివుతున్నాయని అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయించి ప్రహరీ గోడలు నిర్మాణం చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రోడ్లు నిర్మాణం చేసిన చోట డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు రోడ్లమీద పారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడంతో పాటు, వార్డు అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను నమోదు చేసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 11 వ డివిజన్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, రిటైడ్ ఆర్మీ సభ్యులు కత్తి భాస్కర్ రెడ్డి,పజ్జురు ప్రదిఫ్, తెలంగాణ మలి దశ ఉద్యమ కారుడు షేక్ రఫీ, అంగన్వాడీ లు ఉప్పల రమాదేవి,తంగేళ్ల సునీత, ఆర్ పి గుజ్జుల క్రాంతి,పజ్జురు మమత, నూర్జహాన్ ,ఆశా కార్యకర్తలు సైదమ్మ, కవిత, వార్డు ప్రజలు బాలమ్మ, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత జన్మదిన వేడుకలు

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, నల్గొండ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. హృదయ భవన్ లో బాలలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యకర్తలు అభిమానులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకై లాఠీలు తూటాలకు ఎదుర్కొని పోరాడిన నేత తెలంగాణ విద్యార్థి నాయకుడిగా ఆయన ఉద్యమాలు పోరాటం



చేసిన ఘనత ఆయనకు దక్కిందన్నారు అలాంటి నాయకుడు భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు 2029లో సాదరణ ఎన్నికల్లో ఎమ్మెల్యే పదవి చేపట్టాలని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో బోడ స్వామి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎరుపుల శ్రవణ్, ఏళ్ల రవీందర్ రెడ్డి, ముంతాజ్ అలీ, పగిళ్ల రాజు, ఇద భాస్కర్, తాడూరి శ్రీనివాస్, శరత్,జశ్వంత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

## 12 న జిల్లా మహాసభలు

## మండల మహాసభలో పిలుపు

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబిజి రాంజీ న్ని పథకాన్ని రద్దుచేసి యధావిధిగా పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు దండంపల్లి సరోజ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కనగల్లు మండల మహాసభ బుడమర్లపల్లి లో జరిగింది. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ.. వామపక్ష పార్టీల సహకారంతో, వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల ఫలితంగా ఏర్పడిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గతంలో కేంద్రం 90%, రాష్ట్రం 10% నిధులతో ఉపాధి హామీ పనులు జరిగేవని కొత్త పథకం ద్వారా రాష్ట్ర 40 శాతం, కేంద్రం 60 శాతం నిర్ణయించడం ద్వారా పేదలకు పనులు దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఉపాధి హామీ చట్టంలో పని ప్రదేశాలలో నీళ్లు, నీడ , పనిముట్లు, మెడికల్ కిట్టు, కల్పించేవారని ఇప్పుడు అవి ఎక్కడ ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. కొన్నిచోట్ల మూడు నెలలు అయినా వేతనాలు ఇవ్వడం లేదని ఎండ తీవ్రత ఉన్న అదనంగా కూలీ ఇవ్వకపోగా రెండు పూటలా ఫోటోలు తీసే విధానం తీవ్ర ఇబ్బందికరంగా మారిందని అన్నారు. జూన్ 12 న తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఆ మహాసభలలో జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మండల మహాసభ అనంతరం జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం, జిల్లా సహాయ కార్యదర్శి గశీడమల్ల రాములు, ఉప సర్పంచ్ రమేష్, కందుల సైదులు పాల్గొన్నారు. నూతనంగా మండల అధ్యక్షురాలు గా మామిడాల పద్మ, మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు గా పంతంగి రేణుక, కందుల శ్రీలత, సూరారం యాదయ్య, వేముల సాయమ్మ, కానుగు మంగమ్మ, నకెరకంటి యాదయ్య, పాలకూరి శంకరయ్య ,గటిగుండ్ల అంజయ్య లను ఎన్నుకున్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం జూన్ 11, 2026
సంపుటి : 2 సంచిక : 22
Follow:

# ఓటు చోర్ , పార్టీ ఇప్పుడు సీటు చోరీకి పాల్పడటం అన్యాయం

## నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )

ఇప్పటికే దేశం లో బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతుండగా, ఇప్పుడు సీటు చోరీ చేయడం అక్షేపణీయమని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ అన్యాయం పై ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతోందని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకు నిలబడే నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్ ను తిరస్కరించడం అత్యంత బాధాకరమని అన్నారు. దేశ స్వతంత్ర సంస్థలను ఒక్కొక్కటిగా బలహీనపరుస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తున్నారనే భావన దేశ ప్రజల్లో పెరుగుతోందని, ఈ సంఘటన ద్వారా అది రుజువు కూడా అయ్యిందని పేర్కొన్నారు. ఒక సాధారణ మహిళ ప్రజాస్వామ్య పద్ధతిలో పోటీ చేస్తుంటే తట్టుకోలేక ఆమె నామినేషన్‌ను తిరస్కరించడం, మహిళల పట్ల బీజేపీ అసలు వైఖరిని బయటపెడుతోందని విమర్శించారు.

అధికారానికి తలొగ్గే ఏక్‌నాథ్ షిండే లాంటి నాయకులను ప్రోత్సహించడం, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఇలాంటి ఎన్నికలలో కూడా బీజేపీ రాజకీయాలు చేయడం దాని నీచ సంస్కృతికి ఉదాహరణ అని అన్నారు. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ సంస్థలను కూడా కేంద్ర ప్రభుత్వ జేబు సంస్థలుగా మార్చడాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో సామాన్య వ్యక్తికి ఎన్నికల్లో పోటీ చేసే హక్కు కూడా సురక్షితంగా లేదనే ఆందోళన దేశవ్యాప్తంగా కనిపిస్తోందని తెలిపారు. కేవలం నోటీసు ఆధారంగా ఎన్నికల సంఘం నామినేషన్‌ను తిరస్కరించడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని అభిప్రాయపడ్డారు.

బీజేపీ వల్ల రాజ్యాంగానికి ప్రమాదం ఉందని రాహుల్ గాంధీ పలుమార్లు పార్లమెంట్‌లో హెచ్చరించారని గుర్తుచేశారు. బీజేపీ అంటేనే మహిళా వ్యతిరేక పార్టీ అనే అభిప్రాయం ఈ సంఘటన ద్వారా దేశ మహిళల్లో బలపడుతోందని పేర్కొన్నారు.







# గంజాయి, డ్రగ్స్, సైబర్ క్రైమ్‌లను అరికట్టాలి

### డీవైఎఫ్ఐ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాసరావు కి, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి వినతి

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం లో తెలంగాణ రాష్ట్ర డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాసరావు కి, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి డీవైఎఫ్ఐ ఆధ్వర్యం లో గంజాయి, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాల నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, బ్యాంకింగ్ మోసాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం, సైబర్ నేరాలపై అప్రమత్తత పెంచడం సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్, డీవైఎఫ్ఐ నాయకులు ఆడెపు రమేష్, గోలి సాయికిరణ్, కూరాకుల బాలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

### టి.ఎస్.యు టి.ఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )

టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ కార్యాలయం లో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాసాచారి అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చిత్తశుద్ధితో పని చేస్తున్నది. అదే సమయంలో బడి ఈడు పిల్లలు ఉన్న ఆవాస ప్రాంతాలలో ఏ బడి కూడా మూతపడకుండా చూడాలని టి . ఎస్.యు.టి.ఎఫ్ డిమాండ్ చేస్తున్నది. నల్లగొండ జిల్లా లో కొంతమంది ఉపాధ్యాయులు తాము వేతనం తీసుకుంటున్న పాఠశాల లో కాకుండా వారికి అనుకూలంగా ఉండే పాఠశాలకు డిప్యూటేషన్ల కొరకు అప్పుడే పైరవీలు ప్రారంభించారని. విద్యార్థుల అవసరం కొరకు కాకుండా, ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా, విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే, కొంతమంది ఉపాధ్యాయులకు అక్రమంగా డిప్యూటేషన్ చేయడాన్ని ఖండించారు.

అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేసి, అక్రమాలకు తావు లేకుండా, నిబంధన ప్రకారం, పాఠశాల ప్రయోజనం కొరకు, విద్యార్థుల ప్రయోజనం కొరకు మాత్రమే సర్దుబాటు ఉండాలి తప్ప ఉపాధ్యాయుల ప్రయోజనం కోసం డిప్యూటేషన్లు చేయవద్దని ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే జిల్లా విద్యశాఖ అధికారి దృష్టి కి తీసుకువస్తూ నల్లగొండ జిల్లాలో ఇష్టారాజ్యంగా, యథేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్ల పర్వం జిల్లా విద్యాశాఖను అభాసుపాలు చేస్తున్నది. వెంటనే ఈ అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేసి, వారు వేతనం తీసుకునే పాఠశాలలోనే విధులు నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోగలరని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి.ఎస్.యు.టి.ఎఫ్) నల్లగొండ జిల్లా శాఖ పక్షాన విజ్ఞప్తి చేసారు. కొందరి స్వార్ధ ప్రయోజనం కోసం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ డిప్యుటేషన్లను వెంటనే రద్దు చేసి, ఉపాధ్యాయుల పని సర్దుబాటు, శాస్త్రీయంగా, పారదర్శకంగా మిగులుగా ఉన్న ఉపాధ్యాయులందరిని, అవసరమున్న పాఠశాలలకు సర్దుబాటు చేసి, అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేయాలని విజ్ఞప్తి చేస్తూ, అలా కాకుండా కేవలం ఉపాధ్యాయుల ప్రయోజనం కొరకు మాత్రమే డిప్యూటేషన్లు ఇస్తే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆందోళన కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం అనంతరం నల్లగొండ జిల్లా విద్య శాఖ అధికారి సుసిందర్ కి మెమోరండం అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి, ఎఫ్ . డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బి.అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.అరుణ, జిల్లా కార్యదర్శులు, జిల్లా కమిటీ కన్వీనర్ లు పాల్గొన్నారు.

# ధరలు పెంచిన మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి



### రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేయకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపిందని, ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ.. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి ఆధ్వర్యం లో భారీ ధర్నా నిర్వహించారు.


ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, రైతులు, కార్మికులు, ప్రజలు మండుటెండలను సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల పెరుగుదలతో అన్ని రంగాలపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో గ్యాస్ నిలువలు పుష్కలంగా ఉన్నాయని రేట్లు పెంచే ఆలోచన లేదని చెప్పి ఎన్నికలు అయిపోగానే ఒక నెలలోనే మూడుసార్లు పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం విచారకరమని అన్నారు. మోడీ ప్రభుత్వం ఆలపిస్తున్న విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతూ ధనవంతులు మరింత ధనవంతులుగా పేదవాళ్లు మరింత పేదవారిగా మారుతున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం చేస్తోందని విమర్శించారు. రైతు భరోసాను రెండు ఎకరాలకు పరిమితం చేయడం సరికాదని, సాగు చేస్తున్న ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం అందేలా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి అందరికీ సమానంగా చేరేలా చూడాలని, పక్షపాత ధోరణి అవలంబిస్తే గత ప్రభుత్వానికి ఎదురైన ప్రజా వ్యతిరేకతే ఈ ప్రభుత్వానికీ ఎదురవుతుందని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎల్-1, ఎల్-2 పేర్లతో జాప్యం జరుగుతోందన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేసి నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ నుంచి మినహాయింపుకు గురైన రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు.

ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొల్గూరి నర్సింహా, బంటు వెంకటేశ్వర్లు, గురిజ రామచంద్రం,ఆర్ అంజచారి,టి. వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య తూము బుచ్చిరెడ్డి, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ధర్నాలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ,బి జగన్ జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు నేతృత్వంలోని కళాకారుల బృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఆలపించిన చైతన్య గీతాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# "నేత్రదానం చేయండి... చూపును ప్రసాదించండి... జీవితాలను మార్చండి"

### ప్రపంచ నేత్రదాన దినోత్సవం - 2026

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )



ప్రపంచ నేత్రదాన దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ - ఐ డొనేషన్ సెంటర్ ప్రజలకు నేత్రదానం పై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ నేత్రదాన ప్రతిజ్ఞ చేయాలని, స్వర్గస్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలపడంతో పాటు నేత్రదాన విషయాన్ని గుర్తు చేయాలని విజ్ఞప్తి చేసింది.

నేత్రదానం మానవత్వానికి అందించే అత్యంత విలువైన కానుకలలో ఒకటి అని, ఒక వ్యక్తి మరణానంతరం దానం చేసిన నేత్రాల ద్వారా ఇద్దరు కార్నియా అంధులకు తిరిగి చూపు లభించే అవకాశం ఉంది మరియు మనం ఈ లోకాన్ని విడిచిపోయిన తర్వాత కూడా మన కళ్ల ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపడం నేత్రదానం యొక్క మహత్తరత అని ట్రస్ట్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా నేత్రదాన కేంద్రం సమన్వయకర్త చంద్రశేఖర్ చిరునోముల మాట్లాడుతూ, కుటుంబ సభ్యుల అవగాహన మరియు సకాలంలో తీసుకునే నిర్ణయం నేత్రదానం విజయవంతం కావడానికి ఎంతో ముఖ్యమని తెలిపారు. మరణం సంభవించిన వెంటనే లేదా 6 నుండి 8 గంటలలోగా నేత్రదాన కేంద్రానికి సమాచారం అందిస్తే, నిపుణుల బృందం ఇంటికే వచ్చి గౌరవప్రదంగా నేత్ర సేకరణ నిర్వహిస్తుందని చెప్పారు. ఒకవేళ పార్థివదేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయించవచ్చని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేత్రదాన కేంద్రం 24 గంటలూ సేవలందిస్తూ, నేత్రదాన అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోంది అని ఇప్పటికే 394 కుటుంబాలు నేత్రదానం ద్వారా 788 మంది కార్నియల్ అంధులకు వెలుగులు ప్రసాదించి సమాజానికి ఆదర్శంగా నిలిచాయి అని లయన్ మిర్యాల యాదగిరి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదాన ప్రతిజ్ఞ చేయాలని, తమ నిర్ణయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, మన చుట్టుపక్కల ప్రాంతాలలో ఎవరైనా స్వర్గస్తులైనారని సమాచారం తెలియగానే వెంటనే నేత్రదాన కేంద్రానికి 9948143299 సమాచారం ఇవ్వాలి అని మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు. నేత్రదానం పై సమాజంలో అవగాహన పెంపొందించాలి. ప్రపంచ నేత్రదాన దినోత్సవం - 2026 థీమ్ "నేత్రదానం చేయండి... చూపును ప్రసాదించండి.. జీవితాలను మార్చండి." దుఃఖాన్ని ఆశగా, మరణాన్ని మానవతా సేవగా మార్చే మహోన్నత కార్యం నేత్రదానం. ప్రతి కుటుంబం ఈ పుణ్యకార్యం లో భాగస్వాములు కావాలని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ పిలుపునిచ్చింది.

# జూన్ 11 న రౌండ్ టేబుల్ సమావేశం

### తెలంగాణ రక్షణ సేన నలగొండ జిల్లా ఇంచార్జి విక్రాంత్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (వార్తా వేదిక సూర్య )

రైతుల సమస్యలను చర్చించి, పరిష్కారం కోసం ప్రభుత్వం పై వత్తిడి తీసుకు వచ్చేందుకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నల్లగొండ పట్టణం లో జూన్ 11 న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నారని తెలంగాణ రక్షణ సేన నలగొండ జిల్లా ఇంచార్జి పడిగే పాటి విక్రాంత్ రెడ్డి తెలిపారు. నల్లగొండలోని మనోరమ హోటల్లో ఉదయం 11 గంటలకు జరగనున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ కు జిల్లాలోని వివిధ పార్టీల అనుబంధ వ్యవసాయ



సంఘాల బాధ్యులు, అభ్యుదయ రైతులు, పండ్లతోటలు, కూరగాయలు తదితర వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో రైతుల ఆత్మహత్యలు, రైతుల అప్పులు, కరెంట్ కష్టాలు, మార్కెటింగ్ లో జరుగుతున్న మోసాలు, రుణమాఫీ అమలు కాకపోవడం, రైతు భరోసా లలో జరిగిన మోసం, కల్తీ విత్తనాలు, ఎరువుల కొరత తదితర సమస్యల పైన కూలంకషంగా చర్చ జరుగుతుందని విక్రాంత్ రెడ్డి చెప్పారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ కు రైతులతో పాటు మేధావులు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు దేరావత్ సరిత, బొల్లంపల్లి సందీప్ కుమార్, కిషోర్, పవన్, సాయి పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలు

**- ముఖ్య అతిథులుగా హాజరై అరైవ్ అలైవ్**
**- రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన**
**రూరల్ సీఐ శంకర్, పాల్గొన్న ఎస్సై అశోక్**

మోటకొండూరు, జూన్ 10 (వార్త వేదిక సూర్య):- మోటకొండూరు మండల పరిధిలోని తేర్యాల మరియు చాడ గ్రామాలలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు' కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ సభలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), విద్యుత్ శాఖ ఏఈ, అగ్రికల్చర్ ఆఫీసర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర మండల స్థాయి అధికారులు హాజరై గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమాలకు యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఏం శంకర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా ,మోటకొండూరు ఎస్సై డి. అశోక్ తమ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా వారు వాహనదారులకు, గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాల నివారణపై క్షుణ్ణంగా అవగాహన







కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శంకర్ మరియు ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పక్కాగా పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. బైక్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.

డ్రైవింగ్ చేసేటప్పుడు నిర్లక్ష్యం వహించకుండా, జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఇళ్లకు చేరాలని, మీ కుటుంబాలకు మీరే ఆసరా అని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాల రహిత మండలంగా మోటకొండూరును మార్చడానికి ప్రజలంతా పోలీసు శాఖకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గోపరాజుపల్లిలో బడిబాట




వలిగొండ, జూన్ 10 ( వార్తా వేదిక సూర్య ) వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో బుధవారం ఎంపీపీఎస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలిగంజి పృధ్వి, గ్రామపంచాయతీ సెక్రటరీ పి నవనీత, టీచర్ రేవతి, అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ, వార్డు మెంబర్ పాలకూర్ల బాలమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి..

**- లైసెన్స్ లేని విత్తనాల షాపులపై చర్యలు తీసుకోవాలి - సిపిఎం డిమాండ్**

వలిగొండ: జూన్ 10 ( వార్తా వేదిక సూర్య ) :లైసెన్స్ లేకుండా విత్తనాల విక్రయాలు చేపడుతున్న షాపులపై వెంటనే చర్యలు తీసుకొని నకిలీ విత్తనాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. బుధవారం రోజున సిపిఎం మండల కమిటీ సభ్యుల- శాఖ కార్యదర్శుల ప్రజా సంఘాల మండల అధ్యక్ష కార్యదర్శులు సమావేశం సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బాలరాజు రాజయ్య స్వామీలు మాట్లాడుతూ గత పంటలో నకిలీ విత్తనాల వల్ల రైతులు పెద్ద ఎత్తున దాన్యంలో తాలువచ్చి మోసపోవడంతో పాటు నష్టపోయారని పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న విత్తనాల షాప్ ల వల్ల రైతులకు ఈ పరిస్థితి వస్తుందని లైసెన్సు లేని షాపులపై వెంటనే తహసిల్దార్ మరియు ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనేక విత్తనాల షాపుల్లో నకిలీ విత్తనాలను తీసుకొచ్చి రైతులను మోసం చేస్తున్న వారిపై తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రస్తుత సీజన్ కు రైతులకు పురుగుమందులు మరియు సరిపడా ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీలో అందే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి గణపతి రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కల్యారి ముత్యాలు, రామచందర్, దుబ్బ లింగం,కవిడే సురేష్, బూడిద మనమ్మ,నాయకులు దొడ్డి బిక్షపతి,కొండూరు సత్తయ్య,చేగురి నగేష్,కొమ్ము స్వామి, ఎటెల్లి నరసింహ,వేముల అమరేందర్, ధ్యానబోయిన యాదగిరి,రుద్రపల్లి లింగయ్య,దండు వేణు,తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీ చామల ఆశీస్సులు తీసుకున్న టిపిసిసి నాయకుడు యుగంధర్

మోత్కూరు, జూన్ 10 ( వార్త వేదిక సూర్య): మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన టీపీసీసీ నాయకుడు, అడ్వకేట్ పర్రెపాటి యుగంధర్ జన్మదిన వేడుకలను బుధవారం స్వగ్రామంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ గాంధీ భవన్ లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి యుగంధర్ కు శాలువా కప్పి సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ బీసు శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



మోత్కూరు, జూన్ 10 (వార్త వేదిక సూర్య): విద్యార్థులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు..బుధవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్ లో మోత్కూరు జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి పరీక్షల్లో 500 కు పైగా మార్కులు సాధించిన 21మంది విద్యార్థులను ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే అత్యుత్తమ బోధన అందుతుందని దాని ఫలితమే పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువా మెమెంటో ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ట్రిబుల్ ఐటీ బాసరలో ప్రవేశం పొందిన కొక్కుల ఉషశ్రీ కి నగదు పురస్కారం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు ఉపాధ్యాయులు ఇ.రాంప్రసాద్ బి.రామకృష్ణ ధర్మారపు వెంకటయ్య జె.ప్రవీణ్ జె.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సామాన్యుల కష్టాన్ని సంపన్నులకు దోచిపెడుతున్న మోడీ

మోత్కూరు, జూన్ 10 ( వార్త వేదిక సూర్య) : దేశంలోని సామాన్య ప్రజల రెక్కల కష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంపన్నులకు దోచిపెడుతున్నారని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పల శాంతి కుమార్ ఆరోపించారు. బుధవారం ఆయన మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ పెట్రోల్ ,డీజిల్ , వంటగ్యాస్ ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతుందన్నారు. చెమురు ధరలు పెరగడంతో నిత్యవసర వస్తువుల ధరలన్నీ చుక్కలంటాయని , సామాన్యుడు కొనలేని తినలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని , విధి లేక వారి శ్రమను తక్కువ ధరకు అమ్ముకుంటూ తక్కువ వేతనానికి పనిచేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని శాంతి కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయన వెంట ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జిట్ట గౌతమ్ ఉన్నారు.



# డి సి ఎల్ సి ఎం డికి స్వాగతం పలుకుతున్న కాంట్రాక్టర్ భాస్కర్

(యాదాద్రి భువనగిరి బ్యూరో), జూన్ 10 వార్తా వేదిక సూర్య యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ భువనగిరి సర్కిల్ కార్యాలయంలో మంగళవారం నాడు జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో సహా టి జి ఎస్ పి డీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ సీఎండీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కలిసిన వారిలో కాంట్రాక్టర్లు తిరుమల స్వామి, సాయి తదితరులు ఉన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన పోలేబోయిన గోపాల్

వలిగొండ: జూన్ 10 ( వార్తా వేదిక సూర్య ) వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన పోలేబోయిన గోపాల్ గ్రామ అభివృద్ధి కొరకు తన వంతు సహాయంగా గ్రామ సర్పంచ్ సలిగంజి పృద్వి, పంచాయతీ సెక్రటరీ పి నవనీత లకు 5000/- రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలేబోయిన లింగస్వామి, టీచర్ రేవతి, అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ, వార్డు మెంబర్లు గాజుల లక్ష్మమ్మ, పాలకూర్ల బాలమ్మ, సంగిశెట్టి సంతోష, కట్ట లావణ్య, నరేష్ పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం
జూన్ 11, 2026
సంపుటి : 2, సంచిక : 22
Follow:








# రోడ్డు భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలి

- మాదకద్రవ్యాల వినియోగంపై అష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ అనురాగ్ జయంతి

**(యాదాద్రి భువనగిరి బ్యూరో) , జూన్ 10 వార్తా వేదిక సూర్య** బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ అక్షాంష్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ , ఇతర డీఎస్పీలు, జిల్లాస్థాయి అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, ఇంజనీ, రవాణా అధికారులు ఈ సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత రోడ్డు భద్రతా సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గత సమావేశంలో సూచించిన చర్యలపై పురోగతిని అడిగి తెలుసుకున్నారు .ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం, రహదారి మరమ్మతులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, వినియోగంపై అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా నేషనల్ హైవే ల పైన అతివేగంగా వెళ్లడంతో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని, తదనగుణంగా వేగపరిమి తిని కచ్చితంగా అమలు చేయాలన్నారు.రోడ్డు భద్రత విషయంలో అన్ని శాఖలు సమన్వయ ంతో పనిచేసి ప్రమాదాల సంఖ్యను తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న స్థలాలను గుర్తించి వాటిని పరిష్కరించేలా తగిత చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.

**మాదకద్రవ్యాల వినియోగంపై నిగా పెట్టాలి.**

యాదాద్రి భువనగిరి జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణా విక్రయం, వినియోగంపై పటిష్టమైన నిగాపెట్టాలని జిల్లా కలెక్టర్ జయంతి అన్నారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కౌన్సిలింగ్ ఇవ్వాల ని సూచించారు విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అనుమానస్పద కార్యకలాపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు మార్కద్రవ్యాల నియంత్రణలో ప్రజల భాస్వామ్యం కూడా కీలకమని అన్నారు. ఎక్సైజ్ శాఖ సూపర్నెంట్ డ్రగ్స్ సరఫరా నిల్వ మరియు వినియోగంపై కఠిన తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అన్ని సంబంధిత చాకలి పరస్పర సహకారంతో డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో డ్రగ్స్ పైన అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా చూడాలన్నారు ప్రజల్లో ఆగాన పెంపు ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వివరించాలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్, రవాణా, రోడ్లు భవనాల శాఖ,పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి



**మోత్కూరు, జూన్ 10 (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ లో నెలకొన్న ప్రజా సమస్యలను నిరంతరం కృషి చేస్తానని మున్సిపల్ కమీషనర్ జి నర్సయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా 1,2,9,10 వార్డులలో వార్డు సభలు నిర్వహించారు. సాలిడ్ బెస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 ఆల్ సంచయ్ జల్ భగీరథ పథకం కింద ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టుట, మురికి కాలువలను శుభ్రం చేయుట, పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలతో పాటు ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై త్వరగా పరిష్కారం చేయనున్నట్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, ఆయా వార్డు కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల, నల్ల మధు, కారుపోతుల వెంకన్న, వాడు అధికారులు సుప్రియ, కిరణ్, సంధ్యారాణి, మహేష్ మున్సిపల్, మెప్మా, పోలీస్ సిబ్బంది ఆయా వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంతమ్మ దశదినకర్మ కు హాజరైన దూదిమెట్ల బాలరాజ్ యాదవ్



**రామన్నపేట,జూన్ 10 (వార్త వేదిక సూర్య)** యాదవ విద్యావంతుల వేదిక రామన్నపేట మండల అధ్యక్షులు గోగు వెంకటేశ్వర్లు మాతృమూర్తి అయిన గోగు అంతమ్మ దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ హాజరై వారి ఆత్మ శాంతి చేకూర్చాలని కోరుకుంటు వారి కుమారులైన గోగు మల్లేష్ వెంకటేశ్వర్లు, గోగు శ్రీశైలం ను కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కామల దుర్గయ్య యాదవ్, మండల అధ్యక్షులు తిరుగుడు మల్లికార్జున యాదవ్,మండల కార్యదర్శి జంగిల్ నరసింహ యాదవ్,ఉపాధ్యక్షులు సింగన బోయిన జంగయ్య యాదవ్, విద్యావంతుల మండల కార్యదర్శి ఆనంద్ యాదవ్, పోషబోయిన మల్లేష్ యాదవ్, ముక్కామల సత్తయ్య యాదవ్,తుమ్మల శేఖర్ యాదవ్, ఎడవెల్లి మాజీ సర్పంచ్ మర్రి రామలింగం తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నిత్యవసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా సిపిఐ నిరసన

- ధరలు తగ్గించకపోతే కేంద్రం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు
- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ) జూన్ 10 వార్తా వేదిక సూర్య** పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అధ్యక్షతన జరిగింది. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి మధ్యతరగతి పేదల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు.

కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో నిరుద్యోగ విద్యార్థులు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటిత రంగ కార్మికులు వ్యవసాయ కూలీలు సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలం చెందిందని ఆరోపించారు. బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి వాళ్లను కొమ్ముకాస్తుందని అన్నారు. సామాన్య ప్రజా సమస్యలు పరిష్కరించకుండా దేశంలో జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో మేము ఎటువంటి ధరలు పెంచమని ప్రజలకు మాటిచ్చి ఎన్నికల అయిపోగానే విపరీతమైన పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి మధ్యతరగతి పేద ప్రజల యొక్క నడ్డి విడిచి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు తక్షణమే ఇచ్చిన రేట్లను తగ్గించకపోతే ప్రజలు భారతీయ జనతా పార్టీకి భారతీయ జనతా పార్టీ తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ధర్నా అనంతరం అనంతరం కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.


ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ బండి జంగమ్మ చెక్క వెంకటేష్ కొల్లూరి రాజయ్య ఉప్పల ముత్యాలు బచ్చనగోని గాలయ్య చిగుళ్ల లింగం ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్ మండల కార్యదర్శి దాసరిలక్ష్మయ్య పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ జిల్లా ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు సామల సోమన్ బాబు జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు



ఎల్లంకి మహేష్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు భుషపాక నరసింహ వర్కింగ్ ప్రెసిడెంట్ కలకొండ సంజీవ జిల్లా సమితి సభ్యులు చాపల అంజయ్య అనెపు వెంకట్ గాదగాని మాణిక్యం కలిపెల్లి మహేందర్ ఉట్కూరి నరసింహ సిలువేరు దుర్గయ్య ఇంజ హేమలత అన్నమైన వెంకటేష్ కాశపాక దయాకర్ మూలపోచయ్య మాటూరు జానమ్మ ఆరె పుష్ప వనకుంట్ల నరసమ్మ పిట్టల శంకర్ తదితరులు పాల్గొన్నారు


# రెడ్ క్రాస్‌లో సభ్యత్వం సేవ దృక్పథానికి దర్పణం

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), జూన్ 10 వార్తా వేదిక సూర్య** రెడ్ క్రాస్ మెంబర్ షిప్ డ్రైవ్ సందర్భంగా ఈ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తన ఛాంబర్ లో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న సంబంధిత అధికారులందరూ కూడా సభ్యత్వం తీసుకోవాలని కోరారు. సేవా దృక్పథం గల ప్రతి ఒక్కరూ సభ్యత్వం సామాజిక సేవా కార్యక్రమాలలో తమ వంతు సహాయ సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.










Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**